# పేదల సొంతింటి కల సాకారం కావడమే ప్రభుత్వ లక్ష్యం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 28, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




# ప్రతి ప్రాణం విలువైనదే

## రోడ్డు భద్రతలో నిర్లక్ష్యం ప్రాణాంతకం

### పరిగిలో 'అరైవ్--అలైవ్' అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ -- అలైవ్ ' కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిది లోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మా నికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇట్టి అవగాహనా కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రార భించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని




# బీసీలకు న్యాయం జరగాలి..

## చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి:

--ఎంపీ ఈటల రాజేందర్



# సెవెన్ హిల్స్ వైన్స్ ముందు రోడ్డు ప్రమాదం

మద్యం మత్తులో కారుతో పలువురిని ఢీ కొట్టిన వ్యక్తి
ప్రమాదంలో ఒక వ్యక్తి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు
మరో ఇద్దరు మహిళలకు గాయాలు



# అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



## మొయినాబాద్‌లో గ్రామ పంచాయతీ భాకారం వార్డ్ సభ్యుల శిక్షణ ముగింపు

### - ఎంపీడీవో సంధ్య చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత



**మొయినాబాద్: ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుల కోసం నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం విజయవంతంగా ముగిసింది.

గ్రామ పాలనలో పారదర్శకత, అభివృద్ధి పథకాల సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కార మార్గాలు, గ్రామసభల నిర్వహణ వంటి కీలక అంశాలపై సభ్యులకు సవివరంగా అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సంధ్యారాణి గారి చేతుల మీదుగా వార్డ్ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం సభ్యులు ఐక్యంగా పనిచేసి ప్రజల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామ స్థాయిలో అమలు చేసి, పారదర్శక పరిపాలనకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన సెక్రటరీ బృందానికి, మొయినాబాద్ పంచాయతీ అధికారికి, శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి మరియు వివిధ విభాగాల ప్రతినిధులకు బాకారం జాగీర్ గ్రామపంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.
ఈ శిక్షణలో బాకారం వార్డ్ సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, బంధి అనిల్ ముదిరాజ్, దినేష్ రెడ్డి మాడి, పంచలింగాల రాధిక రాఘవ రెడ్డి, కొండకాళ్ల రవి, కొండకాళ్ల స్వాతి మహేందర్, సుభాష్ రెడ్డి, ఉమారాణి, కొండకల్లా అమృత, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సేవలందిస్తామని వారు తెలిపారు,

# ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటా

### - కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ

### - దేవుని ఎర్రవల్లి 3 వ వార్డులో బోరుకు మరమ్మత్తులు చేయించిన కౌన్సిలర్



**చేవెళ్ల, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీని కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో పాత బోరు మరమ్మతులు చేయిస్తామని ఇచ్చిన మాట మేరకు, సొంత నిధులతో శుక్రవారం బోరును మరమ్మతులు చేయించి తిరిగి ప్రారంభించారు. బోరు పనులు పూర్తయ్యాక స్విచ్ ఆన్ చేసి నీటి సరఫరాను ప్రారంభించారు. దీంతో కొంతకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలకు ఉపశమనం లభించింది. నీటి ధార మళ్లీ పారుతుండటంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. "ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవడం నా బాధ్యత. వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని తెలిపారు. వార్డు ప్రజలు కౌన్సిలర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు మాణిక్య రెడ్డి, పత్తి సత్యనారాయణ, రాజు, చీర శ్రీనివాస్ యాదవ్, కృష్ణారెడ్డి, విట్టల్ రెడ్డి, రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**శామీర్ పేట్, ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి)**
మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని ఉద్దెమర్రి 21వార్డులో గల అంగన్వాడీ 2 కేంద్రాన్ని శుక్రవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కేంద్రానికి చేరుకున్న ఆయన, అక్కడ అందుతున్న సేవలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించడమే కాకుండా, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సదుపాయాలపై రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీలు పనిచేయాలని, ఇందులో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి తెలిపారు.

**రికార్డుల తనిఖీ.. చిన్నారులతో ముఖాముఖి**
ఉద్దెమర్రి అంగన్వాడీ కేంద్రం-2 లో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, హాజరు పట్టికలను చైర్మన్ నిశితంగా పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారికి పెడుతున్న భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయా, టీచర్లకు సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు**
కేంద్రంలోని తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల శుభ్రత, వంటగది నిర్వహణను చైర్మన్ బొమ్మలపల్లి తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు సరైన సమయానికి పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**నిరంతర పర్యవేక్షణ ఉంటుంది:**
మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ స్థాయిలో అంగన్వాడీలు ఇందుకు కీలక వారధులని చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా పలు అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రాజీగళ్ల లతా భూపాల్,పెద్దిరెడ్డి శ్రీలతా వెంకట్ రెడ్డి, దోసకాయల లతా వెంకటేష్, పులి ప్రభాకర్, గోవర్ధన్ రెడ్డి,మల్లేష్, మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా, నేమూరి విష్ణు గౌడ్, పశుపర్తి శ్రవణ్ కుమార్,ఏటావలి లక్ష్మణ్, నాగేష్ స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యుల మంత్రి మండలి ఏర్పాటు చేసిన సర్పంచ్ -- పోగుల మనీషా రాంబాబు





**ఉప్పల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ వ్యవస్థలో సర్పంచి పాత్ర అత్యంత కీలకమైనది. ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో, వార్డు సభ్యులతో కలిసి మంత్రి మండలి తరహా వ్యవస్థను ఏర్పాటు చేసిన ఈ నిర్ణయం గ్రామాభివృద్ధిలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుంది. ఈ విధానంతో ప్రతి వార్డు సభ్యుడికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించబడతాయి. సంక్షేమం, మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం, యువజనాభివృద్ధి వంటి రంగాలలో ప్రత్యేక బాధ్యతలు కల్పించడం ద్వారా పాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. వార్డు సభ్యుల మంత్రి మండలి ఏర్పాటు వల్ల సామూహిక నాయకత్వం, పారదర్శక పాలన, త్వరిత నిర్ణయాలు సాధ్యమవుతాయి. ప్రజల సమస్యలు నేరుగా సంబంధిత బాధ్యత వహించిన సభ్యుడి దృష్టికి రావడం వల్ల పరిష్కారాలు వేగంగా అమలవుతాయి. ఇలాంటి వ్యవస్థ గ్రామంలో ఐక్యతను పెంపొందించి, ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఇది పంచాయతీ రాజ్ వ్యవస్థ ఆత్మకు అనుగుణంగా ఉండి, వికేంద్రీకృత పాలనకు ఆదర్శంగా నిలుస్తుంది. మొత్తంగా, వార్డు సభ్యుల మంత్రి మండలి ఏర్పాటు చేసిన సర్పంచి ముందుచూపు గ్రామ అభివృద్ధికి బలమైన పునాదిగా మారి, ప్రజల నమ్మకాన్ని మరింత పెంచే కీలక చర్యగా నిలుస్తుంది అని నమ్ముతున్నాను.

## జీడిమెట్ల డివిజన్ మహిళలు కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ మహిళలు నిన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ఆయనతో చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన తీసుకుంటున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హన్మంతన్న మహిళలతో వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కుతుబుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు నుండి వినతులను స్వీకరించి స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** 129 - సూరారం డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ లో కాలనీలో రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రవీష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లార్వెన్ బాడ్మింటన్ అకాడమీ ని బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శారీకర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడ పట్ల ఆసక్తిని కనబరిచినట్లయితే శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, శ్రీనివాస్, అమృతా, బషీరుద్దీన్, అజయ్, సిద్ధు, మన్నె గుణేష్, గుమ్మడి ప్రసాద్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీ విఠల--రుక్మిణి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరికుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ మరియు షాపూర్ నగర్ ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ విఠల రుక్మిణి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బర్మాజిగూడలో నీటి కష్టానికి పరిష్కారం చూపిన కౌన్సిలర్



**మేడ్చల్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బర్మాజిగూడలో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని వార్డు కౌన్సిలర్ వేణు గోపాల్ గౌడ్ తన సొంత నిధులతో బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానని వేణు గోపాల్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుడ్డు సంజీవ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాది రెడ్డి, అంజి రెడ్డి,శ్రీధర్,బట్టు మధు, సత్యనారాయణ,భిక్షపతి,మహేష్, శంకర్,దేవేందర్,వీరేష్,వెంకటేష్, సహదేవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం జరగాలి.. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి:

## --ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** తెలంగాణలో సామాజిక చైతన్యం నిర్వీర్యం అవుతోందని, చట్టం కూడా ఉన్నవారికే అనుకూలంగా మారుతోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప, మీది మాకు కావాలని అడగడం లేదు" అని స్పష్టం చేశారు. బీసీలలో ఐక్యత పెరిగి జాతిని కదిలించే స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు మారినా బీసీల జీవితాల్లో మార్పు లేదని విమర్శించిన ఆయన, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించినా ఖర్చు చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. "పూలు వేసాం, పాలాభిషేకాలు చేశాం కానీ ప్రయోజనం ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో డబ్బున్న వారికే టికెట్లు ఇస్తామనడం దురదృష్టకరమన్నారు.ఖమ్మం, గాజులరామారం ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ చర్యలు వివక్షతతో ఉన్నాయని అన్నారు. ఎల్లమ్మబండలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం జరిగిందని, వేల కోట్ల విలువైన భూములు పరాధీనం అయ్యాయని ఆరోపించారు. ఆ నిధులు ఉంటే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చవచ్చని పేర్కొన్నారు.రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగాలని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు. బీసీల ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదన చారి, బాలరాజు గౌడ్, దుర్గయ్య, వెంకన్న, ఎలికట్టే విజయ్, బైరి శేఖర్, నారాయణ గౌడ్, అబ్బాస్, రమణ, శ్రీకాంత్, లింగేష్ యాదవ్, లలిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలి**

**-శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**

**- శంషాబాద్ బస్టాండ్ చౌరస్తా వద్ద**

**రెండో విడత అరైవ్ ఒ అలైవ్ కార్యక్రమం**

**- వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు.రెండో విడత అరైవ్ ఒ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బస్టాండ్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ నిబంధనలపై శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ క్యాబ్, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాద సమయంలో హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడపాలన్నారు. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ముందు వస్తున్న వాహనాలను గమనించి వాహనాలు నడపాలని, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే జరిమానా తప్పదన్నారు. టాపిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవు అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అనిల్ గౌడ్, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ వైన్స్ ముందు రోడ్డు ప్రమాదం

**మద్యం మత్తులో కారుతో పలువురిని ఢీ కొట్టిన వ్యక్తి**

**ప్రమాదంలో ఒక వ్యక్తి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు**

**మరో ఇద్దరు మహిళలకు గాయాలు**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** మద్యం మత్తులో ఓ వ్యక్తి కారు డ్రైవింగ్ చేస్తూ నానా బీభత్సం సృష్టించిన సంఘటన హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులో చోటుచేసుకుంది.ప్రత్యక్ష సాక్షి సతీష్ మహారాజ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న సెవెన్ హిల్స్ వైన్స్ వద్ద కుంట్లూరు నుండి హయత్ నగర్ వైపు వెళు తున్న ఓ కారు(టీఎస్ 07 జే ఆర్ 0017) డ్రైవర్ సడన్ గా తన కారును నిర్లక్ష్యంగా వేగంగా రైట్ సైడ్ వైపు తిప్పడం జరిగింది. దీంతో వైన్ షాప్ ముందు బైక్ పై ఉన్న ఓ వ్యక్తిని బలంగా ఢీ కొట్టి ఆ పక్కనే చెరుకు రసం బండి పెట్టుకొని ఓ మహిళ, కూరగాయల విక్రయించుకుంటూ మరో మహిళ చిరు వ్యాపారం చేసుకుం టున్నారు.మద్యం మత్తులో ఉన్న సదరు కారు డ్రైవర్ చెరుకు రసం బండిని ఢీకొట్టడమే కాకుండా పక్కనే కూరగాయలు విక్రయిస్తున్న మరో తోపుడు బండిని కూడా బలంగా ఢీకొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడికి రెండు కాళ్లు విరిగినట్లు,మరో ఇద్దరు మహిళలకు గాయాలైనట్లుగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గాయపడిన వారిని హయత్ నగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు చికిత్స నిమిత్తం తరలించినట్టుగా తెలుస్తోంది. రెండు కాళ్లు విరిగిన మరో వ్యక్తి వివరాలు తెలియలేదు. కూరగాయలు చెరుకు గడలు చెల్లాచెదురుగా పడిపోయాయి.కారు డిక్కీని అక్కడికి వచ్చిన స్థానికులు ఓపెన్ చేయడంతో అందులో మద్యం బాటిల్లు ప్రత్యక్షమయ్యాయి. కుంట్లూరు నుండి హయత్ నగర్ వైపు వెళ్తున్న సదరు కారు డ్రైవర్ రైట్ సైడ్ లో వైన్ షాప్ కనిపిస్తే మద్యం కొనుగోలు కోసం సడన్ గా రైట్ సైడ్ తిప్పాడా,లేక మద్యం మత్తులో కారును కంట్రోల్ చేయలేకపోయాడా అనేది తెలియాల్సి ఉంది.సదరు కారు ఓనర్ నూతన గృహప్రవేశం ఉండడంతో తన కారును తన బంధువుకు ఇచ్చినట్లుగా తెలుస్తోంది.







# పేదల సొంతింటి కల సాకారం కావడమే ప్రభుత్వ లక్ష్యం

## -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## - శంషాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** పేదల సొంతింటి కల సాకారం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త తండ, శంకరాపూర్ గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ గృహాలను గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి



గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి ఇంటి తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు సొంత గూడు కల్పించాలనే ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం కావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, నిజమైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సొంత ఇల్లు లభించడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మరియు ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి కొత్త తాండ సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్, పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, స్థానిక నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సన్మాన సభ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి
## చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి
## అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలి
## నూతన కౌన్సిలర్లకు నిధులు, నియామకాలు కల్పించాలని కాలే యాదయ్య డిమాండ



**మొయినాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీలో అంజనాదేవి గార్డెన్‌లో శుక్రవారం ఉదయం మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సోనియా, వైస్ చైర్మన్ రాజు మరియు అన్ని పార్టీలకు చెందిన 26 మంది కౌన్సిలర్లకు ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ, సామాజిక నాయకుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. సభకు శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కుమార్ యాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పామెన భీమ్ భరత్ మాట్లాడుతూ....ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా



మున్సిపల్ పాలన కొనసాగాలని సూచించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, రహదారుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పారదర్శక పరిపాలనతో ప్రజల విశ్వాసం పొందాలని సూచించారు. చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ...అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి మాట్లాడుతూ మహిళా ప్రజాప్రతినిధులు సమర్థంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై అప్రమత్తంగా ఉండి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకుడు కాలే యాదయ్య మాట్లాడుతూ నూతన కౌన్సిలర్లకు తగిన నిధులు మరియు సిబ్బంది నియామకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సరిపడ నిధులు లేకపోతే ఆశించిన ఫలితాలు సాధ్యం కావని పేర్కొన్నారు.

మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, షాబాద్ దర్శన్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సభ ముగింపు సందర్భంగా నూతన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి, ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**కేశంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి )**మండల పరిధిలోని భోదునంపల్లి గ్రామానికి చెందిన గుట్టల మల్లయ్య 40 తన ద్విచక్ర వాహనంపై గ్రామం నుండి మండల కేంద్రానికి వస్తుండగా షాద్నగర్ నుండి ఆమనగల్లు వైపు వస్తున్న ఖా 07+జ 6888 స్విఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ అతి వేగంగా బైకు కు ఢీకొనడంతో మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. డ్రైవర్ ఆజాగ్రత్త వల్లనే ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.




# హౌసింగ్ బోర్డు కాలనీలో పారిశుద్ధ్య పనులు



**చేవెళ్ల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. 12వ వార్డు కౌన్సిలర్ మనిషా అనంత్ రెడ్డి, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్‌తో కలిసి కాలనీలో పర్యటించి పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేసి పరిసరాలను శుభ్రపరిచారు. డ్రైనేజీ లైన్ల వద్ద ఉన్న మురుగునీటి సమస్యలను కూడా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పరిశుభ్రమైన కాలనీ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించే నిలయాలు ఆలయాలు

## - సర్పంచ్ మస్కు అనిత శరణం
## - ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణ పనులు ప్రారంభం



**యాచారం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** ఆలయాల సందర్శనతో ఆధ్యాత్మిక దైవచింతన, మానసిక ప్రశాంతతను మరింత పెంపొందించుకోవచ్చని సర్పంచ్ మస్కు అనిత శరణం అన్నారు. యాచారంలో ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణ పనులకు సర్పంచ్ భూమి పూజ చేసి ప్రారంభించారు. అత్యాధునిక హంగులతో వినూత్నమైన రీతిలో ఆధునిక పద్ధతుల్లో సాంకేతికత ఉట్టిపడేలా దేవాలయ నిర్మాణాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు. ఆలయాలు కేవలం పూజ స్థలాలు మాత్రమే కాదని ఆధ్యాత్మిక భక్తి భావాన్ని పెంపొందించే నిలయాలుగా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చెప్పారు. కార్యక్రమంలో 4వ వార్డు సభ్యులు జెల్ల శ్రీనాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సాకారం

## --మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

**శామీర్ పేట్, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి)** సొంతిల్లు లేని పేదల కళ ప్రజా ప్రభుత్వం తోనే సాకారం అవుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు



.మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని 21వ వార్డులో శుక్రవారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులయిన బురిగళ్ళ మనితా నర్సింహా, గుండాల అనురాధ లేట్ నర్సింహా ల ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల పంపిణీ కార్యక్ర మ ంలో అర్హులైన ప్రతి ఒక్కనిరుపేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతుందని అన్నారు. అధికారులు, ఇందిరమ్మకమిటీల పర్యవేక్షణలో సమగ్ర సర్వేలు నిర్వహించి, లబ్ధిదారులను ఎంపికచేసి ఇందిరమ్మ ఇళ్ళ ను అందజేస్తున్నామనితెలిపారు. పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగాలబ్ధిదారులఎంపిక జరిగిందని, అర్హులైన ప్రతిఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లనుఅందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రాజీగళ్ల లతా భూపాల్, పెద్దిరెడ్డి శ్రీలతా వెంకట్ రెడ్డి, దోసకాయల లతా వెంకటేష్, పులి ప్రభాకర్, గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా, నేమూరి విష్ణు గౌడ్, పశుపర్తి శ్రవణ్ కుమార్, ఏటావలి లక్ష్మణ్, నాగేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ నాయకుల, రిపోర్టర్ ల కనుసన్నల్లో పెట్రోల్ మాఫియా?

**-ఘట్కేసర్, మేడిపల్లి, మల్లాపూర్ పరిధిలో బరితెగించిన అక్రమ ఇంధన దందా?**

**- మామూల్ల మత్తులో మాఫియాకు మీడియా మద్దతు?**

**- సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్?**



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**
ఘట్కేసర్, మేడిపల్లి, మల్లాపూర్ ప్రాంతాల్లో అక్రమంగా పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి?. ఆయిల్ ట్యాంకర్ల నుంచి నేరుగా ప్లాస్టిక్ కేన్లలో ఇంధనం నింపి, దాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రధాన రహదారుల పక్కన, జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ దందా సాగుతోందని సమాచారం.

**ఎలా జరుగుతోంది దందా?**

ట్యాంకర్ డ్రైవర్లు మరియు కొందరు మధ్యవర్తులు కలిసి రహస్యంగా ఇంధనాన్ని కేన్లలో నింపి, తరువాత చిన్న స్థాయి విక్రేతలకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భద్రతా ప్రమాణాలు లేకుండా ప్లాస్టిక్ డబ్బాల్లో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గల్లీకి ప్రాణహాని?**

పెట్రోల్ వంటి అతి ప్రమాదకర ద్రవాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ చేసి అమ్మడం చట్ట విరుద్ధం. అయితే కొందరు అధికారులు ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఇంత పెద్ద మొత్తంలో సంబంధిత అధికారులకు, స్థానిక నాయకులకు ముడుపులు ముడుతున్నాయో ఇట్టే చెప్పవచ్చు?

**ప్రజల డిమాండ్..**

ఈ అక్రమ ఇంధన విక్రయాలపై తక్షణ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.
గమనిక: సంబంధిత అధికారుల స్పందన కోసం ప్రయత్నించగా, సమాధానం అందలేదు, పై విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగాన్ని పూర్తిస్థాయిలో అరికట్ట పోతే సహకరించిన ప్రతి ఒక్కరికి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

--- ప్రజాజ్యోతి, ప్రత్యేక ప్రతినిధి

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

**-శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘ చర్చ**

**-శేరిలింగంపల్లిలో అన్నీ డివిజన్ లను గెలుచుకుంటాం**

**-శేరిలింగంపల్లి యువ నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘగా చర్చించారు. అలాగే ఇద్దరి మధ్య సరదాగా కొద్ది సేపు సమావేశం జరిగింది. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో అన్నీ డివిజన్ లను గెలుచుకుంటామన్నారు. కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ లో గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## ప్రగతి ధర్మారంలో ఘనంగా పెంటపర్తి లక్ష్మి నరసింహారెడ్డి పదవి విరమణ వేడుక

**హాజరై శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :**ప్రగతి ధర్మారం గ్రామంలో పెంటపర్తి లక్ష్మి నరసింహారెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మి నరసింహారెడ్డి 34 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సేవలందించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తిగా ఆయన పేరు ప్రతిష్ఠలు సంపాదించారని తెలిపారు. పిల్లలతో ఆటపాటల మధ్య విద్యాబోధనను ఆనందదాయకంగా మార్చి, సహచర సిబ్బందితో కలిసిమెలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహారెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి స్మృతిచి హ్నాలు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. లక్ష్మి నరసింహారెడ్డి దంపతులు నిండా నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించాలని జనంపల్లి పురేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వజ్ర శేఖర్ రెడ్డి, రమేష్, వెంకటేశ్వర్ రెడ్డి, ముఖ్యమిత్రుడు జి. నర్సింగరావు, సుధాకర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొని నరసింహారెడ్డికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోయినపల్లి లో ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం వేడుకలు ఘనంగా

**బోయినపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం వేడుకలు శుక్రవారం బోయినపల్లి లోని స్ట్రైకింగ్స్ ఫుట్‌బాల్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అండర్-17 జాతీయ జట్టు కోచ్ మరియు ఏఎఫ్సీ ఇన్‌స్ట్రక్టర్ మొహమ్మద్ జాకీర్ హుస్సేన్, చీఫ్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ మరియు లైఫ్‌స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ కిరణ్మయి, పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆహారంలో ప్రోటీన్ ప్రాధాన్యతపై క్రీడాకారులకు మరియు యువతకు అవగాహన కల్పించారు.డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ,మానవ శరీరంలో కండరాల నిర్మాణం, రోగనిరోధక శక్తి పెంపు, పిల్లల ఎదుగుదల మరియు సంపూర్ణ ఆరోగ్యానికి ప్రోటీన్ అత్యంత అవసరమని తెలిపారు. భారతదేశంలో మెజారిటీ ప్రజలు రోజువారీ ఆహారంలో అవసరమైన మేర ప్రోటీన్ తీసుకోకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రోటీన్ లోపం దీర్ఘకాలిక అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చరించారు.యువతలో ఫిట్‌నెస్



మరియు రోగనిరోధక శక్తి పెంపుకు సమతుల్య ప్రోటీన్ ఆహారం కీలకమని నొక్కి చెప్పారు. గుడ్లు, చికెన్ వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా తక్కువ బరువు, రక్తహీనత వంటి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.శరీర నిర్మాణంలో ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే దీన్ని "జీవిత నిర్మాణ ఘటకం"గా పిలవవచ్చని తెలిపారు. (ఎన్ ఐ ఎన్) సూచనల ప్రకారం ప్రతి వ్యక్తి తన శరీర బరువులో ప్రతి కిలోకు ఒక గ్రాము ప్రోటీన్ తీసుకోవాలని ఆమె వివరించారు.

## ఢిల్లీ లో ఆల్ ఇండియా ఎన్ ఎస్ యు ఐ నూతన నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రతినిధులు

**- తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :**దేశ రాజధాని ఢిల్లీలోని ఎంపీ క్వార్టర్స్‌లో ఆల్ ఇండియా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నూతనంగా నియమితులైన నాయకుడు వినోద్ శంకర్ జీని తెలంగాణ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్, జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర నాయకులు కుందన్ యాదవ్, వెంకటే ష్, సాయికిరణ్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు. నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన వినోద్ జాఖర్ జీకి వారు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ కార్యాచర ణపై చర్చించారు. నూతన నాయకత్వంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ స్థాయిలో విద్యార్థుల సమస్యలను మరింత బలంగా, స్పష్టంగా, పోరాట పటిమతో ప్రస్తావిస్తుందని తెలంగాణ ప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులు, సమాన అవకాశాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణలో వినోద్ జాఖర్ జీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు కొత్త ఉత్సాహం నింపడంతో పాటు, తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో సమన్వయం మరింత బలపడే దిశగా ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.



# నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు: బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్

### -సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు.నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్,సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు.సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు.ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, స్టార్ అగ్రో ఇండస్ట్రీస్ పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు,తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు.ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు,చెక్ బుక్,ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు.దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు.నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.అఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### - చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
### - నూతన చైర్మన్ ను సన్మానించిన సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్ వైద్యులు



**చేవెళ్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న విద్యుత్, తాగునీటి సమస్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**వంద పడకల ఆసుపత్రి పనుల పరిశీలన**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణ నాయక్, డాక్టర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రశాంత్, ఫిజియోథెరపీ సుదీర్, వెంకటలక్ష్మి అరుణ స్వర్ణలత, రవీందర్ రెడ్డి, రాజారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



### -మున్సిపాలిటీ చైర్మన్ జాం. రవి

**శామీర్ పేట్, ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కొల్తూర్ లో శుక్రవారం పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ముందుండి పని చేస్తామన్నారు. కొల్తూరులో పెద్ద కాలువ పూడికతీత, భగీరథ నీటి సమస్య పరిష్కారం కోసం బోరు మోటర్ల బిగింపు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మరమ్మత్తులపై అధికారులతో చర్చించారు. మున్సిపాలిటీలో ఉన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కమీషనర్ పవన్ కుమార్, డిఈ స్ఫూర్తి, మేనేజర్ ఉషరాణి, ఆర్ఐ రాజేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ అభిషేక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మారుతి ఈ విటారాను లాంచ్ చేసిన ఎంపి ఈటెల రాజేందర్



**మేడ్చల్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**మారుతి సుజుకి నెక్సా వారు అందుబాటులోకి తెచ్చిన ఈ విటారా కారును వారి చార్జింగ్ పాయింట్లలో సంవత్సరం పాటు ఉచితంగా కారు కొనుగోలు చేసిన కస్టమర్లు చార్జ్ చేసుకునేలా వీలు కల్పించడం మంచి నిర్ణయం అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి మారుతి సుజుకి నేక్స షోరూం లో శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీప ప్రజ్వలన చేసిన అనంతరం ఈ విటారా కార్ ను ప్రారంభించారు. అనంతరం షోరూం యాజమాన్యం ఎంపీ ఈటెల ను శాలువతో సత్కరించారు. కార్ యొక్క ఫీచర్స్ ను ఆటో ఫిన్ లిమిటెడ్ డీలర్షిప్ ఎండి వరుణ్ జైన్ ఎంపీ ఈటలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో ఫిన్ లిమిటెడ్ డీలర్స్ ఎండీ వరుణ్ జైన్, సీఈఓ హరి రామ్ సింగ్, మేనేజర్ జీకే రోశయ్య,బిజెపి నాయకులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ సర్కిల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, మహిళా భాగం నాయకురాలు హేమలత రెడ్డి, రాజు నాయక్, రాజేష్,మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్,కృష్ణ గౌడ్, శాంతన్ గుప్తా,మహేష్, ప్రేమ్ దాస్, వంశీ విజయ్,శ్రీనివాస్, హరిబాబు, రాఘవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సాయి దామంలో శిక్షణ శిబిరం.. జాతీయ నేతల సమీక్ష

**- కుషాయిగూడ ఆంజనేయ విగ్రహానికి ప్రత్యేక దర్శనం.**
**- హిందువుల సంఘటిత శక్తితోనే సమాజ రక్షణ: కిషన్ ప్రజాపతి..**



**కుషాయిగూడ, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**మేడ్చల్––మల్కాజ్గిరి జిల్లాలోని సాయి దామంలో మార్చి 7 నుంచి 14 వరకు నిర్వహించనున్న అఖిలభారత బజరంగ్ దళ్ శిక్షణ వర్గ ఏర్పాట్లపై శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా బజరంగ్ దళ్ జాతీయ అధ్యక్షుడు కిషన్ ప్రజాపతి కుషాయిగూడకు విచ్చేసి శిబిర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బస్ స్టాప్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని సందర్శించారు. అనంతరం శివాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. దేవాలయాలపై దాడులను ఖండిస్తూ, హిందువులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.సమీక్ష సమావేశంలో పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద మంగళారం 18వ వార్డ్ కౌన్సిలర్ అరుణ రామకృష్ణ గౌడ్‌కు సర్పంచ్ గొడుగు యాదయ్య ముదిరాజ్ సన్మానం



**మొయినాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** పెద్ద మంగళారం వార్డ్ కి చెందిన 18వ వార్డ్ కౌన్సిలర్ చేగూరు అరుణ రామకృష్ణ గౌడ్ కేతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గొడుగు యాదయ్య ముదిరాజ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గొడుగు యాదయ్య పూలమాల వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృ ద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.

## మొయినాబాద్‌లో గ్రామపంచాయతీ కనక మామిడి వార్డు సభ్యుల శిక్షణ ముగింపు

### ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేత



**మొయినాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.శిక్షణలో గ్రామాభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, పారదర్శక పాలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజా సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు మర్రి నాగమల్లారెడ్డి, 2వ వార్డు సభ్యులు ఇరానీ మంజుల, 3వ వర్డ్ సభ్యులు మైసాని లావణ్య, 4వ వార్డ్ సభ్యులు అల్లూరి మహేష్ యాదవ్, 5వ వార్డ్ సభ్యులు మేకగూడెం అనూష, 6వ వర్డ్ సభ్యులు పొద్దుటూరి రామ్ రెడ్డి, 7వ వార్డ్ సభ్యులు అల్లూరి శ్రీనివాస్, 8వ వార్డ్ సభ్యులు మల్‌రెడ్డి గారి గిరిజ, 9వ వార్డ్ సభ్యులు పట్లోల సాయికుమార్, 10వ వార్డ్ సభ్యులు కత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఎంపీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేర్లింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీ లోని బ్లాక్ అశీ.15 వాసులు ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1,25,000 ఎల్ఓసి పత్రం అందజేసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్థికంగా బలహీన వర్గానికి చెందిన లబ్ధిదారురాలు శ్రీమతి పద్మజ గారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1,25,000 విలువైన ఎల్ఓసి ( ఎల్ ఓ సి ) పత్రాన్ని మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు అందజేశారు.వెంకటాపురం డివిజన్ హనుమాన్ నగర్‌కు చెందిన పద్మజ గారు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని రూ.1,25,000 మంజూరు చేసింది.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, విజయ్ శేఖర్, నారప్ప తదితరులతో కలిసి ఎమ్మెల్యే గారు లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య చికిత్స భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల కష్టకాలంలో తన కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.తమ అత్యవసర పరిస్థితిలో వెంటనే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాలు తెలుసుకొని మాట్లాడాలిలేదంటే చర్యలు తప్పవు: సర్పంచ్ చక్కటి రాజసులోచన

### - గ్రామ అభివృద్ధిని దెబ్బతీసే ప్రచారాలపై ఆవేదన పెద్దవేడు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నాం






**షాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని పెద్ద వేడు గ్రామంలో చిన్న చిన్న తప్పుడు కారణాలను చూపిస్తూ కొంతమంది తప్పుడు కథనాలు చేయడం సరికాదని పెద్దవేడు గ్రామ సర్పంచ్ రాజ సులోచన విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...కొందరు వ్యక్తులు ఇచ్చిన తప్పుడు సమాచారం ఆధారంగా వివరణలు ఇవ్వడం పూర్తిగా తప్పని,ఇలాంటి కథనాలు గ్రామ అభివృద్ధిని కుంటుపరిచే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నిజాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయవద్దు అని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తున్న తమపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక కుట్ర ఉందని సర్పంచ్ పేర్కొన్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి కలదని, వాస్తవాలను పరిశీలించి గ్రామ సమస్యలపై నేరుగా తమను సంప్రదిస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్ నాయక్ వార్డ్ నెంబర్ పవన్ గౌడ్,సంధ్య రెడ్డి,బొప్పి ప్రవీణ్,గ్రామస్థులు అశోక్,రవి కుమార్,రాజు రఘుపతి రెడ్డి, రాఘ వేందర్,వీరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్,నరేష్,యాదయ్య,మధుకర్ రెడ్డి,మాణిక్ రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్ లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన రెటినోవా ఐ కేర్ సెంటర్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు ఆర్రివ్ ఆర్రివ్-ఆలివ్ కార్యక్రమంలో భాగంగా నల్లగండ్లలో వైద్య శిబిరం రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఆర్రివ్-ఆలివ్ కార్యక్రమంలో భాగంగా శేర్లింగంపల్లి పరిధిలోని నల్లగండ్లలో ఉన్న రెటినోవా ఐ కేర్ సెంటర్ లో గురువారం భారీ వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.సుమారు 30 మంది డ్రైవర్లకు నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి సూచనలు అందించారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కృష్ణ తేజ,డాక్టర్ సుష్మా రెడ్డి తమ సామాజిక బాధ్యతలో భాగంగా డ్రైవర్లకు ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని కొల్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి.అప్పల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి డీసీపీ ట్రాఫిక్-1 రంజన్ రతన్ కుమార్,అదనపు డిసిపి హనుమంతరావు,ఏసిపి ఎం.ఆదిమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...రహదారులపై భద్రతకు కంటి ఆరోగ్యం




అత్యంత కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు సురక్షిత డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తూ రహదారి ప్రమాదాలను తగ్గించడంలో తమ వంతు పాత్ర పోషించాలనిసూచించారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న డ్రైవర్లు రక్షణాత్మక డ్రైవింగ్ విధానాలను పాటిస్తూ రహదారి భద్రతను ప్రోత్సహించేందుకు హామీ ఇచ్చారు.

# మాయమాటలతో బురిడీ కొట్టించి మోసం చేస్తారు

### సిఐ నందీశ్వర్ రెడ్డి
### బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
### ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మాన్య నాయక్
### బీమా పథకాలలో చేరడం కుటుంబానికి భరోసా
### సర్పంచ్ మస్కు అనిత శరణం
### సైబర్ నేరాలు, బీమా పథకాలపై అవగాహన




**యాచారం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** రోజు రోజుకి సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు మరింతగా పెరిగిపోతున్నాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. యాచారంలో ఆర్థిక అక్షరాస్యత ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మస్కు అనిత శరణం, సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మాయమాటలతో బురిడీ కొట్టించి రోజు కొత్త మార్గాల ద్వారా ఆన్లైన్ మోసాలకు, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అనుమానితుల పట్ల వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో పంచుకోవద్దన్నారు. సమాచారం కోసం 1930కి, లేదా 100కి కాల్ చేయాలని సూచించారు. మేనేజర్ మాన్య నాయక్ మాట్లాడుతూ పిఎం ఎస్బివై, పిఎం జెజెబి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీమా పథకాల కోసం పీఎం ఎస్బివై ద్వారా రూ. 20 చెల్లిస్తే ప్రమాదవసత్తు చనిపోయిన వ్యక్తి నామినికి రూ. 2లక్షలు, పీఎం జేజేబి ద్వారా అనారోగ్యం బారిన పడి మృతి చెందిన వ్యక్తి నామినీకి రూ. 2 లక్షలు బీమా ప్రయోజనం పొందవచ్చన్నారు. సర్పంచ్ అనిత మాట్లాడుతూ బ్యాంకు సేవలను అందరు వినియోగించుకొని కేవైసీ తప్పకుండ చేయించుకోవాలని చెప్పారు. బీమా పథకాలలో చేరడం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేష్, బర్ల మల్లేష్ యాదవ్, రఫియా తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభం

## - 45 రోజుల్లో పూర్తి
## - వ్యవసాయ అధికారి శంకర్ లాల్
## - కుసుమ పంటపై రైతులకు పలు సూచనలు

**చేవెళ్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ క్రాప్ సర్వే శుక్రవారం నుంచి మండలంలో ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పంటల సాగు వివరాలను సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏఈఓలతో క్రాప్ బుకింగ్ ఇప్పటికే కొనసాగుతుండటంతో, అదనంగా డిజిటల్ సర్వే నిర్వహణ అధికారులపై పనిభారం పెరిగినట్లు తెలిపారు. మండలంలోని 36 రెవెన్యూ గ్రామాల్లో 27 గ్రామాల్లో వాలంటీర్లు సాగు వివరాల నమోదు చేపడతారు. రెవెన్యూ మ్యాప్ లేని గ్రామాలు, భూముల సరిహద్దులు స్పష్టంగా లేని ప్రాంతాల్లో ఏఈఓలే ప్రత్యక్ష సర్వే నిర్వహించనున్నారు. 45 రోజుల్లోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కుసుమ పంటపై రైతులకు సూచనలు**

దేవుని ఎర్రవల్లి వార్డులో సర్వే సందర్భంగా ప్రస్తుతం కోత దశలో ఉన్న కుసుమ



పంటపై రైతులతో అధికారులు చర్చించారు. ఆలస్యంగా కోత చేస్తే గింజలు రాలిపోవడం వల్ల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, వర్షాలు పడే ముందే కోత పూర్తి చేయాలని సూచించారు. ముళ్లు అధికంగా ఉండే పంట కావడంతో గ్లౌజులు, పూర్తి చేతి దుస్తులు ధరించాలని సూచించారు. మొక్కలు పూర్తిగా ఎండిన తరువాతే కోత కోయాలని, గింజలు గట్టిగా ఉండి నొక్కితే నీరు రాకూడదని వివరించారు. గింజల తేమ శాతం 12 నుంచి 15 శాతం మధ్యలో ఉండేలా చూసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

# చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ కన్నుమూత

## - నివాళులర్పించిన చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



**మొయినాబాద్: ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించిన వార్తతో భక్తులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి చిలుకూరులోని వారి నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, చిలుకూరు 1వ వార్డ్ కౌన్సిలర్ చదువు శ్రీలత రామచందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌందర రాజన్ సేవలను స్మరించుకుంటూ, ఆయన చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని నాయకులు కొనియాడారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు,

# రాష్ట్రవ్యాప్త విస్తరణతో టై ఉమెన్ 2026 7వ ఎడిషన్‌ను ప్రారంభించిన టై హైదరాబాద్

## -- 200 దరఖాస్తుల లక్ష్యం
## -మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించేందుకు సభ్యత్వ ఫీజుపై 50% రాయితీ -- ఆఫర్ మార్చి నెలలో మాత్రమే




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**: టై హైదరాబాద్ సంస్థ, దుర్గం చెరువు సమీపంలోని ఆకాన్ వేదికలో నిర్వహించిన మహిళా ఎంట్రప్రెన్యూర్స్ ప్రత్యేక ఎడిషన్ టై ఓపెన్‌మైక్ కార్యక్రమంలో టై ఉమెన్ 2026 7వ ఎడిషన్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా టై హైదరాబాద్ అధ్యక్షుడు మురళి కాకర్ల మాట్లాడుతూ... ఈ సంవత్సరం 200 మంది దరఖాస్తుదారులను లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే రెండింతలు ఎక్కువ అని చెప్పారు. అనంతరం ఆయన,అంకిత్ సంజయ్ షా మరియు ఇతర టై సభ్యులతో కలిసి టై ఉమెన్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహిళా వ్యవస్థాపకుల కోసం భాష ఎలాంటి అడ్డంకి కాకూడదని మురళి కాకర్ల స్పష్టం చేశారు. భాష కారణంగా ఎవరూ వెనుకడుగు వేయకూడదు,అని ఆయన అన్నారు. తెలుగు భాషలో మాట్లాడగల మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక తెలుగు జ్ఞాన సెషన్లు,పిచింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే టై వుమెన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం తెలంగాణలోని టియర్-2 నగరాలు అయిన నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం వ్యాపారవేత్తలు, ఆశావహ వ్యవస్థాపకులు,ఇన్వెస్టర్లు ఎకోసిస్టమ్ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, నెట్‌వర్కింగ్, ఆలోచనల మార్పిడి మరియు సహకారానికి మంచి అవకాశాన్ని కల్పించింది. తెలంగాణలోని మహిళా వ్యవస్థాపకులు టై ఉమెన్ 2026లో పాల్గొనడానికి అధికారిక అప్లికేషన్ లింక్ ద్వారా తమ ఆసక్తిని నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్, పిఎ నగర్ లోని తిరుపతి ఇంట్లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ పవిత్ర కళ్యాణోత్సవం ఎంతో భక్తి, శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా. ఈ దివ్య వేడుకలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. రేణుక మాత కటాక్షం ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని, గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లూ తెలిపారు.

# మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాలి

## - ప్రాజెక్ట్ ఆఫీసర్లతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి, అల్వాల్ సర్కిళ్లకు చెందిన ప్రాజెక్ట్ ఆఫీసర్లు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, నూతన రుణాల మంజూరు విధానం, బ్యాంకులతో సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. (ఎస్



హెచ్ జి) మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందేలా చూడాలని, బ్యాంకర్లతో సమన్వయం పెంచాలని, అవసరమైతే తానే మధ్యవర్తిత్వం చేసి సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, మహిళ సాధికారత సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్, మల్కాజ్గిరి--మౌలాలి--కీసర ప్రాజెక్ట్ ఆఫీసర్ నిరూపమ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు (జూలు) అల్వాల్ సర్కిల్ ప్రవీణ్ కుమార్, మల్కాజ్గిరి సర్కిల్ వెంకన్న, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, మోసిన్ గబ్బర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నగర సంకీర్తన



**చేవెళ్ల ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ వీధుల్లో శుక్రవారం నగర సంకీర్తనను వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల శుద్ధ ఏకాదశి సందర్భంగా నిర్వహించే ప్రభాత నగర సంకీర్తన కార్యక్రమం పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు ఘనంగా జరిగింది. ఉదయం 5:30 గంటలకు పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి నగర సంకీర్తన ప్రారంభమైంది. భక్తులు భక్తి గీతాలతో చేవెళ్ల పుర వీధుల గుండా భజనలు చేస్తూ తిరిగి ఆలయానికి చేరుకున్నారు. తెల్లవారు జామునే భజనలతో మారుమోగిన వీధులు ఆధ్యాత్మిక కాంతిని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో నరోత్తమ్ రెడ్డి, చేగురి బోజిరెడ్డి, గవ్వల మల్లేష్, అత్తెలి అనంత్ రెడ్డి, రమణ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాగా వెంకటేష్, మధుకర్ రెడ్డి, పాలగుట్ట బాలయ్య, చాకలి శ్రీనివాస్, అవుసుల దామోదర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### -అలియాబాద్ మున్సిపల్ ఛైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి)** కొత్తగా ఏర్పడిన అలియాబాద్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపాలిటీ ఛైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మలక్ పేట్ లోని పలు కాలనీలో వైస్ ఛైర్మన్, కౌన్సిలర్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.వివిధ వార్డులలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకుంటూ, ప్రజలు అందించే సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఛైర్మన్ కన్ రెడ్డి మాలతి మాధవ రెడ్డి, వార్డు కౌన్సిలర్ లు కైరా గణేష్, బండారి మౌనిక బాబు, నేమూరి స్వప్న రామ్ ప్రసాద్, చిదు వనజ శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ చంద్ర శేఖర్ ,ఏఈ సన,అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తునికి రమేష్,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలంలో మేడిపల్లి వార్డు సభ్యుల శిక్షణ ముగింపు

### ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో సంధ్య చేతుల మీదుగా సర్టిఫికెట్ల అందజేత




**మొయినాబాద్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఉపసర్పంచ్ జొన్నాడ ప్రభాకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహించిన ముగింపు కార్యక్రవ ంలో ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డి మరియు ఎంపీడీవో సంధ్య చేతుల మీదుగా వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణలో పంచాయతీ పరిపాలన, గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. శిక్షణ పొందిన సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ



**తలకొండపల్లి ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ యొక్క తండ్రి కానుగుల రాములు (82) గురువారం సాయంత్రం పరమపదించారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్,బిఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ నాయకులతో కలిసి కానుగుల రాములు మృతదేహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్లు లలితజ్యోతయ్య,మణెమ్మయాదయ్య,మాజీ ఎంపీటీసి జోగు రమేష్,జంగయ్య,పవన్ వాల్మీకి బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

### సైబరాబాద్ పోలీసుల ఫేజ్ - అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈరోజు అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2026' ఫేజ్--2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు.సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ...యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని,లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ బాధ్యతతో 'డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్' పాటించాలన్నారు. ?అనంతరం ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ...వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు.ట్రాఫిక్ డీసీపీ - ×× శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ...దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు.ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ - × రంజన్ రతన్ కుమార్,ట్రాఫిక్ డీసీపీ - ×× శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు,మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్,ఆర్సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు,నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు,గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో అభివృద్ధి--సేవా కార్యక్రమాల సందడి..

### -ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ,
### - విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పాఠశాల
### - భవనానికి భూమిపూజ



**మల్లాపూర్, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలో శుక్రవారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పలు కార్యక్రమాలను ప్రారంభించి లబ్ధిదారులకు చెక్కులు, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 151 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెక్కుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన విధంగా లబ్ధిదారులకు రూ.1,16,000తో పాటు తులం బంగారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ పూల్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ఉప్పల్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులకు ప్యాడ్స్ అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, విద్యాభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.మల్లాపూర్ పాఠశాలకు భూమిపూజమల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్తో పాటు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలమని వారు పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి టెక్నిక్ ఎఫ్ఎంసి స్పాన్సర్గా, అండ్ ఇన్ అండ్ ఇండియా భాగస్వామిగా వ్యవహరిస్తున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ విడుదల

**తలకొండపల్లి ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలపై బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాళ్లకు గజ్జెలు కట్టి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసిన ప్రజా యుద్ధనౌక కీర్తిశేషులు గద్దర్ యొక్క విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం కల్వకుర్తిలో వచ్చే నెల 8న ఏర్పాటు చేయడం జరుగుతుందని తలకొండపల్లి నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ పోస్టర్ ను తలకొండపల్లి ముఖ్య కూడలిలో శుక్రవారం నాయకులు విడుదల చేసారు.ఈ సందర్భంగా తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,పడకల్ మాజీ ఎంపీటీసి జోగు రమేష్లు మాట్లాడుతూ...మార్చ్ 8న కల్వకుర్తి పట్టణ కేంద్రంలో గద్దర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్దర్ కుమార్తె తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల హాజరు అవుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 1984 నుండి ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రజల సమస్యల పైన బడుగు బలహీన వర్గాల కోసం అట్టడుగు వర్గాల కోసం కాలుకు గజ్జెలు కట్టి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసిన ఆయన పోరాటం మరువలేనిదని కొనియాడారు.అడవి బాట పట్టి తుపాకి రాజ్యం తేవాలని ప్రయత్నం చేసిన సందర్భాలలో అగ్రవర్ణాలు,పెత్తందారులు బూర్జువా పార్టీ వారు ప్రజలను అనగదొక్కుతూ ఉండడంతో చూస్తూ ఊరుకోలేక ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడు గద్దర్ అని పేర్కొన్నారు.అలాంటి నాయకుని విగ్రహం కల్వకుర్తిలో పెట్టడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు.ఈ కార్యక్రమానికి



అధిక సంఖ్యలో నాయకులు,ప్రజాప్రతినిధులు ప్రజలు,కళాకారులు గద్దర్ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహా ఆవిష్కరణ కమిటీ సభ్యులు రజితక్కరమాకాం త్,బొజ్జయ్య,నరసింహ,శేఖర్,జంగయ్య,బాలయ్య,బుచ్చయ్య,బిక్షపతి,నందన్,జంగయ్య,శంకర్,రఘుపతి, చెన్నకేశవులు,పబ్బతి వెంకటయ్య,కుమార్,తలకొండపల్లి కళాకారులు చెన్నయ్య,యాదయ్య,భీముడు,మల్లేష్,రాజేందర్,తదితరులు ఉన్నారు.

# జల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యం

## - మాజీ కార్పొరేటర్లు

**అల్వాల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** పదవులు ఉన్నా లేకున్నా ప్రజాప్రయోజనాల కోసం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో అహర్నిశలు కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్లు రాజీతేందర్ నాథ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. పలు సమస్యల పరిష్కారాలు కోరుతూ మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ లను వేరువేరుగా ప్రత్యేకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. 180, 190, 191 డివిజన్లలో వివిధ సమస్యలు, పట్టణ జీవవైవిధ్య అభివృద్ధికి సంబంధించి వివరణాత్మక ప్రాతినిధ్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి పనులకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తుర్కపల్లి ఎస్సీ బస్తీలో జరుగుతున్న యు జి డి పనులను అల్వాల్ సర్కిల్ జలమండలి మేనేజర్



సుజయ్ తో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఆనంద్, రమేష్, రాము, వెంకటేష్ కార్పొరేటర్ వెంట ఉన్నారు.

# నెక్నాంపూర్‌లో 2,700 గజాల భూమిని కాపాడిన హైడ్రా

**- కబ్జారాయుళ్ల భరతం పడుతున్న హైడ్రా**

**- 54 కోట్ల విలువైన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** కబ్జాల భరతం పడుతున్న హైడ్రా అధికారులు. నెక్నాంపూర్‌లో ప్రభుత్వ భూమిని కాజేయాలని చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంది. ప్రజావసరాలకు ఉద్దేశించిన 2,700ల గజాల స్థలాన్ని బుధవారం కాపాడింది. దీని విలు రూ. 54 కోట్ల వరకూ ఉంటుంది. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్ విలేజ్‌లోని 31వ సర్వే నంబరులో 59.14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిని సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం 2002లో కేటాయించింది. ఈ మేరకు 2007లో ప్రభుత్వ అనుమతితో హుడా లే ఔట్ వేశారు. ప్లాట్ల కేటాయింపు తర్వాత ఇళ్ల నిర్మాణం జరిగింది. లే ఔట్ ప్రకారం 2700ల గజాలు పార్కుతో పాటు.. ప్రజావసరాలకు అప్పట్లో కేటాయించారు. గుట్టలా ఉండే ఈ స్థలం పార్కు అభివృద్ధికి కాస్త అవరోధంగా ఉంది. కబ్జాదారులకు ఇదే వరమైంది. డా. వై.ఎస్.ఆర్ ఎన్‌క్లేవ్ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొంతమంది చేతి వాటానికి దారినిచ్చింది. సచివాలయ ఉద్యోగుల కాలనీ నివాసితుల సౌకర్యార్థం వినియోగించాల్సిన భూమి ప్లాట్లుగా మారింది.

**అనుమతి ఒకదగ్గర.. నిర్మాణం మరో దగ్గర**

సచివాలయ ఉద్యోగుల కాలనీకి ఆనుకుని సర్వే నంబరు 22లో వెంకటేశ్వర కాలనీ ఉంది. ఈ కాలనీలోని ప్లాట్‌ను చూపిస్తూ నిర్మాణ అనుమతి తెచ్చుకున్నారు. పోని అక్కడ ప్లాట్ ఉందా అంటే అదీ లేదు. అక్కడ ప్లాట్‌లో ఇప్పటికే నిర్మాణం జరిగిపోయింది. కాని అదే ప్లాట్‌ను చూపించి అనుమతి తీసుకున్న వ్యక్తి సచివాలయ ఉద్యోగుల కాలనీలోని పార్కుతో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టాడు. పునాదులతో పాటు.. పిల్లర్లు కూడా వేసి.. ఇక స్లాబ్ వేయడానికి సిద్ధమయ్యాడు. కాలనీ సంక్షేమ సంఘం నేటి ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో పైన పేర్కొన్న అంశాలన్నీ వెలుగు చూశాయి. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను హైడ్రా బుధవారం తొలగించింది. దీనితో పాటు.. గుట్టను ప్లాట్లుగా చేసి కొంతమంది అప్పటి ప్రతినిధులు అమ్మేసిన మరో 5 ప్లాట్లలో కూడా వేసిన తాత్కాలిక షెడ్డులను తొలగించి మొత్తం 2700ల గజాల మేర ప్రజావసరాలకు ఉద్దేశించిన ప్రభుత్వ స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పబ్లిక్ స్పేస్‌గా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.



# చలో సెక్రటేరియట్...

**- ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు న్యాయవాదుల పాదయాత్ర**

**- న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని పాదయాత్రలో గట్టిగా నినదించిన న్యాయవాదులు**

**- న్యాయవాదుల పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్న షాద్ నగర్ న్యాయవాదులు**

**- న్యాయవాదులపై దాడులు అరికట్టి న్యాయవాద రక్షణ చట్టం తేవాలి**

**- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన పలు బార్ అసోసియేషన్ల న్యాయవాదులు**

**తలకొండపల్లి ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):** న్యాయవాదులపై దాడులు అరికట్టాలని,న్యాయవాదులపై జరుగుతున్న వరుస హత్యలపై ఆందోళన చెందుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని అలంపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు చలో సెక్రటేరియట్ పాదయాత్రకు పిలుపునిచ్చి కొనసాగిస్తున్న



పాదయాత్ర శుక్రవారం ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు కొనసాగింది.ఈ పాదయాత్ర కార్యక్రమానికి షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు,ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్,మాజీ కోశాధికారి సిహెచ్ శ్రీనివాసమూర్తి,సహ కార్యదర్శి అంతారం నరసింహులు,లైబ్రరీ సెక్రటరీ బొమ్మగల్ల రమేష్,కోశాధికారి లింగం గౌడ్,లేడీ రిప్రజెంటేటివ్ కోటి జయమ్మ,మహిళా న్యాయవాదులు టంగుటూరి శ్వేత,మాత జానకమ్మ, నిషితా రెడ్డి,న్యాయవాదులు దొడ్డి శ్రీనివాస్,సాధక్,గుండు శ్రీశైలం,గంతలనాగరాజు,డ్యాగ శంకర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ బేరి శ్రీనివాస్,గంజాయి నర్సింలు,వినయ్ గౌడ్,ఎమ్మే సంతోష్ లు సంఘీభావం తెలిపి ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు విజయవంతంగా పాదయాత్ర నిర్వహించి న్యాయవాదుల రక్షణకై న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని నినదించారు.ఈ పాదయాత్రలో వివిధ బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు పాల్గొని పాదయాత్రకు తమ సంఘీభావం ప్రకటించి ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు పాదయాత్ర కొనసాగించి న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని సెక్రటేరియట్ వద్ద నినాదాలు చేశారు..

# పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సామగ్రి అందజేత



**తలకొండపల్లి ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తాండాలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్మిస్తున్న పూర్తి ఇండ్ల నిర్మాణం,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన పాత్లావత్ మల్లేష్ ఇంటి ఫినిషింగ్ కోసం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో మల్లేష్ ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్‌ను శుక్రవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతకోట సర్పంచ్ ధర్మ నాయక్,ఉపసర్పంచ్ గోపీనాయక్,వార్డు సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# యువకుడు అదృశ్యం అనిల్ గణేష్ కోసం పోలీసుల గాలింపు



**బోయినపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** సొంత ఊరికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన అనిల్ గణేష్ మిట్టర్ (25) గత కొంతకాలంగా ఓల్డ్ బోయి ం పల్లి ప్రాంతంలో నివాసం ఉంట ున్నాడు.ఈనెల 20వ తేదీన తాను సొంత గ్రామానికి వెళు ్తున్నానని తనతో పాటు గది పంచుకుంటున్న స్నేహితులకు తెలిపి వెళ్లిపోయాడు. అయితే అతను తన సొంత ఊరికి చేరుకోకపోవడంతో పాటు తిరిగి గదికి కూడా రాలేదు. అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండటంతో కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు అనుమానం కలిగింది.దీంతో శుక్రవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లు మరియు ఇతర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ నందిత తెలిపారు.యువకుడి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

# చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలి అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ అల్వాల్ భీమ్రావు నగర్ కాలనీలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను శుక్రవారం అధికారులతో కలిసి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. పాత పైపు లైన్ తీసివేసి కొత్తగా పైప్ లైన్ నిర్మాణం వల్ల స్థానికంగా మెరుగైన సౌకర్యం కలుగుతుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో పాటు చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు కార్పొరేటర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అల్వాల్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇమ్రాన్ స్థానిక నాయకులు శరన్ గిరి, ప్రశాంత్ కాలనీ సభ్యులు లావణ్య, శోభారాణి, రేణుక, మనోహర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో 'అరైవ్--అలైవ్' అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**- చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో విషాదానికి కారణం అవుతుంది - జిల్లా ఎస్పీ స్నేహామేహ్రా**







**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన 'అరైవ్--అలైవ్' కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా పోలీసులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యభారతి హాల్‌లో ప్రత్యేక కంటి వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు నియమాలపై అవగాహన ఉన్నప్పటికీ చిన్నపాటి నిర్లక్ష్యమే అనేక కుటుంబాల్లో విషాదానికి కారణమవుతోందని పేర్కొన్నారు. డ్రైవర్లు క్రమశిక్షణతో వ్యవహరిస్తే తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలరని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంటి చూపు లోపాల కారణంగా రాత్రివేళల్లో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉంటుందని సూచిస్తూ, డ్రైవర్లు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం డ్రైవర్లు, విద్యార్థులు, యువతతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. శిబిరంలో ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, కార్యక్రమంలో పాల్గొన్న మీడియా ప్రతినిధులకు ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్ తదితరులు, డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద్మారావు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

**పదవీ బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి కె నర్సింలు**



**మోమిన్ పేట్.ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** మండల నూతన విద్యాధికారిగా కె నర్సింలు మండల విద్యావనరుల కార్యాలయంలో శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. మండలంలో గర్ల్స్ హైస్కూల్లో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న కే నర్సింలును ప్రభుత్వం మోమిన్ పేట్ మండల విద్యాధికారిగా ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం పలువురు ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది ఆయనను కలిసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాధికారి నర్సింహులు మాట్లాడుతూ మండలంలో విద్యా ప్రమాణాల పెంపులకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుదలకు కృషి చేస్తూ 10వ తరగతి ఫలితాల్లో మండలాన్ని ముందు వరుసలో నిలబెట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ దండు రమేష్ మల్లారెడ్డి వెంకటయ్య అంజయ్య చంద్రయ్య సత్యనారాయణ బాబురావు రామలింగం నాగేశ్వర్ శేఖర్ హనుమంత్ రెడ్డి షోయబ్ కంప్యూటర్ ఆపరేటర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన విక్రమ్ రెడ్డి



**బంట్వారం ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల విద్యాధికారిగా విక్రమ్ రెడ్డి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరిం చారు, ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ,,, పాఠ శాలల బలోపేతానికి కృషి చేస్తానని, మండల విద్యా ధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు, వీధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలలను పర్య వేక్షిస్తానని అన్నారు.

# ప్రతి ప్రాణం విలువైనదే, రోడ్డు భద్రతలో నిర్లక్ష్యం ప్రాణాంతకం

**పరిగిలో 'అరైవ్--అలైవ్' అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ -- అలైవ్ ' కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇట్టి అవగాహనా కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణే రహదారి భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే 'అరైవ్ -- అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు."నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం అలాగే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమే మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కారణం. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలము" అని డ్రైవర్లను ఉద్దేశించి తెలిపారు.కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లకు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, అందువల్ల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సూచించిన కళ్లజోడులను తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ భారీ అవగాహన కార్యక్రమంలో ఆటో, కార్, బస్సు, లారీ తోపాటు హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, మునిసిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వేంకటేష్ , పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఆర్టీఓ వీరేందర్ నాయక్, పరిగి ఆర్టిసి, డియం , కృష్ణమూర్తి , జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బషీరాబాద్ నవాంద్గి రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సంతోషకరం

**జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ కొండ విశేష రెడ్డి**

**తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**



**బషీరాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో నవాంద్గీ రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారోతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జెండా ఊపి హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలును ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ నిర్ణయం చాలా సంతోషకరమైన విషయమని,గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు మరియు స్థానిక ప్రజలందరి చిరకాల కోరిక హుబ్లీ ట్రైన్ బషీరాబాద్ లో నిలువాలని ఉండేదని నేటితో ఆ కోరిక నేరవేరిందితెలంగాణలోనే మారుమూల ప్రాంతంగా, కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న బషీరాబాద్ మండల ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఇక్కడి ప్రజలు ఎక్కువగా తమ కష్టం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా బషీరాబాద్ మరియు పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర రాజధాని హైదరబాద్ వెళ్లేందుకు ఇబ్బందులు ఉండేవి,ఇప్పుడు హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో ప్రయాణికులకు సౌకర్యం పెరగడంతో పాటు సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుంది.ఈ రైలు నిలిపివేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికీ తెలుసుకెళ్ళీ ప్రత్యేకంగా ప్రయత్నాలు చేశాను. బషీరాబాద్ మండల ప్రజలకు ఎంతో అవసరమైన పని చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అశ్విని వైష్ణవి, వి సోమన్న, ఎస్ సి ఆర్ అధికారులు జిఎం శ్రీవాత్సవ, బిజిఎం ఉదయనాథ్, కిరణ్, సి పి ఆర్ ఓ శ్రీధర్ వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంపీ అన్నారు. ఘనంగా స్థానికులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డికి శాలువా పూలమాలతో స్థానికులు సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేంకటేష్ మహారాజ్, మర్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రాకేస్ మహారాజ్,సొసైటి మాజీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి,సొసైటి మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసద్,మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, బాల్ రెడ్డి, యు రమేష్ ఆర్ఎంపీ డాక్టర్ జయరాం చారి, రాజు కులకర్ణ, శంకర్ స్వామీజీ, పోలీస్ సిబ్బంది ఎస్ఐ నుమాన్ అలీ పలు గ్రామల సర్పంచ్లు యువకులు స్థానిక నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.